



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు 10


## జూబ్లీహిల్స్ అభివృద్ధి..
# ప్రజల సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

### ఎంఐఎం రూపంలో కాంగ్రెస్ పోటీ చేస్తుంది జాగ్రత్త వహించండి అని హితవు
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎలా అభివృద్ధి పథంలో దూసుకపోతుందో తెలంగాణ రాష్ట్రం ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్న, అవినీతికి చోటు లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్న బీజేపి పార్టీతోనే అది సాధ్యపడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్, ఎన్‌ఎస్‌బీ నగర్ బస్తీలలో శనివారం కిషన్ రెడ్డి పాదయాత్ర చేస్తు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనను చూశారు. కుటుంబ సభ్యుల ఆర్థిక స్తోమత పెరుగుదలకోసం రాష్ట్ర ఖజానాను దోసుకోవడం తప్ప వారు చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలుకు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయట్లేదో ఒక్కసారి ఆలోచన చేయండి. దీనికి కారణం ఆ పార్టీ ముసుగులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థికి మైనార్టీ ఓట్లు పడుతాయన్న స్వార్థపూరిత ఎత్తుగడలను గమనించాలని ప్రజలకు సూచించారు. నిస్వార్థ సేవ చేయాలన్న తంలపుతో మీ ముందుకు వస్తున్న లంకాల దీపక్ రెడ్డికి అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో బీజేపి పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి కామలం గుర్తుపై ఓటు వేయాలని కిషన్ రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కౌన్సిల్ మెంబర్ బంగారు శృతి, డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నగేష్ , నేతలు కిషోర్, మల్లేష్ గుప్త, కనక రాజు, యువమోర్చ నాయకులు, కమిటీ సభ్యులు, బీజేపి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 20 రోజులుగా
# వెలగని వీధి దీపాలు

- రాజ్ మహల్లా బస్తీలో పలుచోట్ల అంధకారం
- ఫోన్ చేస్తే ఎత్తని విద్యుత్ అధికారులు
- ఆన్‌లైన్‌లో కంప్లైంట్ చేస్తే ఉలుకు పలుకు ఉండదు
- సమస్యను పరిష్కరించినట్లుగా ఆన్‌లైన్‌లో స్టేటస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 20 రోజులుగా హి మాయత్ నగర్ డివిజన్లోని రాజ్ మహల్లా బస్తీలో వీధి దీపాలు వెలగడం లేదని బిజెపి సీనియర్ నాయకుడు మల్లేష్ తెలిపారు. విద్యుత్ అధికారులకు ఎన్ని మార్లు ఫోన్ చేసినా ఎత్తరని అన్నారు. ఈనెల 10న ఆన్లైన్లో ఫిర్యాదు చేయగా సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించి నట్లుగా ఆన్లైన్ స్టేటస్ లో చూపారని తెలిపారు. ఈ ప్రాంత ంలో వీధి దీపాలు ఎలాగక పోవడంతో ఇబ్బందులు ఎదు ర్కొ ంటున్నామని చెప్పారు.

మిగతా 2లో

# సంప్రదాయ బద్ధంగా.. భగినీహస్త భోజనం
### సోదర సోదరి అనుబంధానికి చిహ్నం : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:'భగినీహస్త భోజనం' అనేది దీపావళి పండుగ తర్వాత తోబుట్టువుల నడుమ ఉన్న ప్రేమ, ఆప్యాయ తకు చిహ్నంగా జరుపుకునే వేడుక అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నా రు. శనివారం బీజేపీ మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కోశాధికారి జీడి. బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనం ద్ బాగ్ డివిజన్ పరిధిలోని చింతలబస్తీలో భగినీహస్త భోజనం కార్యక్రమం సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ...భారత దేశంలో బాగా ప్రాచుర్యం పొందినదన్నారు. 'భగినీహస్త భోజనం' సోదరుని క్షేమానికి సంబంధించినదని ఆయన తెలిపారు. ఈ రోజు తన సోదరి ఇంటికి సోదరుడు వెళ్ళి వారితో కలిసి భోజనం చేయడం, నుదుట తిలకం దిద్ది, ఆత్మీయంగా కానుకలు ఇవ్వడం అనాధిగా వస్తున్న ఆచారమన్నారు. దీనికి పురాణాలలో సైతం అనేక కథలు ఉన్నాయ ని తెలిపారు. ఉత్తర భారతదేశంలో 'భయ్యా ధూజీ' అనే పేరుతో 'భగినీహస్త భోజనం' కార్యక్రమం దీపావళి పండుగ తర్వాత నిర్వ హించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయం భావి తరాల వారికి తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఈ కార్యక్రమం నిర్వాహకుడు


మిగతా 2లో

# బేగంబజార్ రోడ్లపై అనధికార ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీస్ అధికార సిబ్బంది




సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్లను ఆక్రమించి, అక్రమంగా పార్కింగ్‌లను ఏర్పాటు చేసుకుని,రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యాపారులమీద నగర ట్రాఫిక్ సెంట్రల్ అండ్ ఈస్ట్ జోన్ డి.సి.పి.లు ఎస్. శ్రీనివాస్, అదనపు డి.సి.పి. ఏ. రాములు, ఏ.సి.పి. ఏ. శ్రీనివాస్‌ల పర్యవేక్షణలో సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. బాలకృష్ణ తమ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక రోప్ ఆపరేషన్‌ను నిర్వహించి, ఆక్రమణలను తొలగించి, ఇరుకుగానున్న రోడ్లను సువిశాలంగా తీర్చిదిద్దారు. ప్రధానంగా ఉస్మానియా ఆసుపత్రి ఓ.పి. ప్రధాన గేట్‌నుంచి బర్తన్‌బజార్,బేగంబజార్‌లో రోప్ ఆపరేషన్‌ను నిర్వహించి,ట్రాఫిక్ పోలీసుల అనుమతి లేకుండా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న పలువురు వ్యాపారులమీద కేసులు నమోదు చేసినట్లు, వారు తెలిపారు. రోడ్లపైఅనధికార ఆక్రమణలు,పార్కింగ్‌లను తొలగిచి, ట్రాఫిక్ సాఫీగా నడవడం,ప్రమాదాల నివారణయే నగర ట్రాఫిక్ పోలీసుల లక్ష్యంగా తమ పోలీసులు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# కంటి చూపు కాపాడుకోవాలి : మాజీ మంత్రి తలసాని



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రతి ఒక్కరు తమ కంటి చూపును కాపాడుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పిక్సెల్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవం శనివారం జరుగగా దానికి ముఖ్య ఆహ్వానితులుగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి చూపును కాపాడుకోవడానికి అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు.అందుకు కావలసిన పోషకాహారం తినాలన్నారు.కంటి చూపు నెమ్మదించేలా ఎటువంటి పనులు చేయొద్దని స్పష్టం చేశారు.అనంతంగా పిక్సెల్ ఐ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణ పూజిత, డాక్టర్ అబ్దుల రషీద్ లకు శుభాకాంక్షలు తెలిపారు.నాణ్యమైన సేవలను అందించి ప్రజాదరణ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్, కొలను భూపాల్ రెడ్డి,సురేష్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,షఫీ,రాజేష్ ముదిరాజ్,జమీర్ బేగ్,నమాన్ ఉద్దీన్,పురుషోత్తం,తదితరులున్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఎస్.సి.-ఏస్టీ-బి.సి.) యూనిట్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. విక్రమ్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌ల ఆదే శాలమేరకు శనివారం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఎస్.సి.-ఏస్టీ-బి.సి.) యూనిట్‌కు నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. ఈ యూనిట్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కె.ఆర్.రాజ్‌కుమార్,సహా ఎన్నికల అధికారిగా వి. శ్రీధర్‌లు వ్యవహారించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నూతన కార్యవర్గం పేర్లను ఎన్నికల అధికారులు ప్రకటించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యూనిట్ అధ్యక్షులుగా కుమారి ఎస్. రజనీ,సహా అధ్యక్షులుగా ఏ. రఘుమారెడ్డి,ఉపాధ్యక్షులుగా బి. శ్యామ్‌కుమార్,డి. సుశాంత్, వి. జాత, కార్యదర్శిగా ఎం. కిరణ్,సంయుక్త కార్యదర్శిగా భరత్‌గౌడ్,పి. వెరోనికా,భాను ప్రియ,కోశాధికారిగా ఎన్. సిద్ధిరాములు,వ్యవస్థాపక కార్యదర్శిగా డి. శ్రీనివాస్ బాబు,ప్రచార కార్యదర్శిగా మాధూరి,కార్య నిర్వాహక కమిటీ సభ్యులుగా కె. ప్రదీప్‌కుమార్,వి. అరుణ,కె. జనార్ధన్‌రెడ్డి,ఎన్. ప్రవీణ్‌లు ఎన్నికయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులందరికి ఎన్నికల ప్రొసిడింగ్స్ కాపీని అందజేసి,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా




నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులందరు ప్రత్యేకంగా టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌లు ప్రత్యేకంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉద్యోగులు తమ విధులను మరింత సక్రమంగా ,అంకితభావంతో అమలు చేయాలని,జిల్లా కార్యవర్గం ఇచ్చే ప్రతి పిలుపుకు తప్పకుండా హాజరు కావాలని వారు కోరారు.

## మటన్ షాప్ అసోసియేషన్ అనుమతితోనే దుకాణం ఏర్పాటు చేసుకోవాలి : అధ్యక్షుడు గౌలీకర్ అశోక్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మటన్ షాప్ అసోసియేషన్ అనుమతితోనే కొత్త వారు ఎవరైనా దుకాణం ఏర్పాటు చేసుకోవాలని మల్కాజిగిరి మటన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌలీకర్ ఆశోక్ సూచించారు. తమ అసోసియేషన్ అనుమతి లేకుండా నేరేడ్ మెట్ కాకతీయ నగర్ లో ఓ వ్యక్తి మటన్ దుకాణం ఏర్పాటు చేస్తుండటంతో సమీప మటన్ దుకాణాల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అసోసి యేషన్ నాయకులు కల్పించుకుని శనివారం సంబంధిత దుకాణం యజమాని మాలిక్ కు నచ్చ చెప్పారు. నూతన దుకాణం ఏర్పాటు కోసం ఇప్పటి వరకు మాలిక్ పెట్టిన ఖర్చుల నిమిత్తం ఆయనకు డబ్బులు చెల్లించడంతో ఆయన తన అంగీకారాన్ని తెలుపుతూ మట న్ దుకాణం ఏర్పాటు పనులను విరమించు కున్నారు. భవిష్యత్ లో తాను మటన్ దుకాణం అసోసియేషన్ నాయకుల అను మతి తీసుకునే వేరే చోట ఏర్పాటు చేసుకుం టానని ఆమోదం తెలుపుతూ అంగీకార పత్రాన్ని అసోసియేషన్ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గౌలీకర్ శైలేంధర్, యాసిన్, భరత్, గౌలీకర్ దినేష్ కుమార్, కాకతీయనగర్ ప్రెసిడెంట్ బాబురావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం హైదరాబాద్ నగరం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం హైదరాబాద్ నగరమని, అటువంటివే నేటి సదర్ ఉత్సవాలని, యాదవుల సంస్కృతిక ప్రతీక సదర్ ఉత్సవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో శనివారం శ్రీ కృష్ణ యాదవ సంఘం వారు సదర్ ఉత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారికున్న ప్రేమానురాగాలను, వారి జీవన విధానానికి ఉన్న సంబంధానికి సూచనగా ఈ సంబరాలు నిర్వహించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మురళి యాదవ్, కృష్ణా రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని భారీ మెజారిటీతో గెలుపించుకుందాం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్


జీడిమెట్ల మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపించుకుందామని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై



అసత్యాలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమేనని, చిన్న శ్రీశైలం యా దవ్ తో సహాయం కోరిన వారే ఈ రోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరమని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 రోజులుగా వెలగని వీధి దీపాలు






**మొదటి పేజీ తరువాయి :**

ఇండ్లలో వెలుగుతున్న దీపాల వెలుతురులోనే బస్తీ వాసులు కాలం గడుపు తున్నట్లుగా వెల్లడించారు. విద్యుత్ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని కోరారు. అధికారులు సెల వులో ఉన్నప్పుడు మాత్రం ఫోన్ ఎత్తి ఆఫీసులో లేమని చెప్తార న్నాడు. డ్యూటీలో ఉంటే మాత్రం ఫోన్ ఎత్తరని ఆవేదన వ్యక్తం చేశాడు. సమస్య లు పరిష్కరించకుండానే ఆన్లైన్లో తప్పుడు సమాచారం ఇస్తున్న సిబ్బందిపై కూడా పై అధికారులు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే బస్తీలో కొన్ని ప్రాంతాల్లో సంవత్సర కాలంగా లైట్లు వెలగని వీధి స్తంభాలు ఉన్నాయని అన్నారు. కనుక వెంటనే విద్యుత్ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి వీధి దీపాలను తక్షణమే ఏర్పాటు చేయాలని మల్లేష్ పేర్కొన్నారు.

# సంప్రదాయ బద్ధంగా.. భగినీహస్త భోజనం

**మొదటి పేజీ తరువాయి :**

జీడి బాలచందర్ గౌడ్ ను, ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమ నిర్వాహకుడు జీడి బాలచందర్ గౌడ్ మాట్లాడుతూ...ఆర్ ఎస్ ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చేపడు తున్న సేవా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఎస్సీ ఎస్టీ పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు దళిత వాడల లో 'భగినీహస్త భోజనం' కార్యక్రమం నిర్వహించామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిదత్త పీఠాధిపతి రామానంద ప్రభుజీ, బీజేపీ రాష్ట్ర నాయ కులు ఆర్.కే. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, లయన్స్ క్లబ్ జిల్లా గవ ర్నర్ గంపా నాగేశ్వర్ రావు, సూర్యనారాయ ణమూర్తి, రామకృష్ణ, జూలూరి శ్రీనివాస్, దేవ దాస్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి భావంతో భగినీహస్త భోజనాన్ని స్వీకరించడం విశేషం.

## కావేరి బస్సు అగ్ని ప్రమాదంకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్ లైన్ ఏర్పాటు -డి.ఆర్.ఓ. వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 24వ తేదిన హైదరాబాద్‌నుంచి బెంగుళూర్‌కు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ స్లీపర్ బస్సు కర్నూల్ జిల్లాలోని చిన్న టేకూరు గ్రామంంద్ద శుక్రవారం ఉదయం బస్సులో అగ్ని ప్రమాదం సంభవించడంతో, ఈ ఘటనలో మరణించిన ,చిక్కుకునన ప్రయాణికుల కుటుంబ సభ్యులకు తగిన సమాచారం,ఇతర సహకారం అందించేందుకు లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి ఓ ప్రకటనలో తెలి పారు. హెల్ప్‌లైన్ నెంబర్లకోసం జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఎం. నర్సయ్య వాట్సప్ నెం.9063423950,కంట్రోల్ రూమ్ జూనియర్ అసిస్టెంట్ బి. సంగీత వాట్సాప్ 9063423979 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## అన్నివర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషా లతో ఉండాలంటే కాంగ్రెస్ పాలనలోనే అది సాధ్యపడు తుందని వేములవాడ శాసనస భ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎర్రగడ్డ డివిజన్ బంజారానగర్, ఆనంద్‌నగర్ కాలనీ, ఛత్రపతిశివాజీనగర్ బస్తీలలో శ్రీనివాస్ శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన గడగడపకు వెళ్ళి గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను తమ కుటంబ సభ్యుల స్వాలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన నాయకులు కేసీఆర్. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల తెలంగాణ యువత నేడు ప్రభుత్వ సెక్టార్ అలాగే పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్న కంపినీల ద్వార ఎంతో మంది యువకులు ఉపాధి పొందుతున్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న వాస్తవాన్ని ఎవ్వరూ కాదనలేరు. ప్రజా పాలనకు నిజమైన నిర్వచనంగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీకి మీరంతా తోడుగా ఉంటు రానున్న ఎన్నికల్లో ఎల్లప్పుడు ప్రజల మంచి కోరే నవీన్ మాదవ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆది శ్రీనివాస్ ప్రజలను విజ్ఞప్తి చేస్తు కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి, ఎర్రకృష్ణ కుమార్, శివ శంకర్, హరి, హనుమంతు, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పీ.డీ.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయండి

## ప్రొఫెసర్ హరగోపాల్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు జీవన్ కుమార్, పీ.డీ.ఎస్.యు జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు, హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ తో కలిసి పీ.డీ.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభల లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ.డీ.ఎస్.యు ఐదు దశాబ్దాల కాలంగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్య విధానం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ మహోజ్వలమైన చరిత్రను నిర్మించిందన్నారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యం తీవ్రమైన సంక్షోభ దశలో ఉన్నదనీ అన్నారు. దేశ పౌరుల భవిష్యత్తు సైతం ఆందోళనకరంగా మారిపోతుందనీ అన్నారు. మానవ సంబంధాలన్నీ కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే విధానాలకు పాలక ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అన్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. విద్యార్థులందరికీ విద్య అందించడం ద్వారానే సమాజం పురోగతి చెందుతుందని, అందుకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు సంస్థ మరింత తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఉపేందర్, మాగి వెంకన్న, పోటు నారాయణ, దుబ్బ రంజిత్, పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారపు రాజేశ్వర్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంద నవీన్, కే.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌతం,తీగల శ్యామ్,ఆసిఫ్, ఝాన్సీ మరియు నాయకులు గణేష్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ బైక్ బిఓబి హెూలిక్స్

## సహకారంతో 300 మంది సైక్లిస్టుల 'పెడల్ ఫర్ పింక్' సైక్లథాన్ కార్యక్రమం నిర్వహణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ , హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ మరియు బైక్‌బిఓబిహెూలిక్స్ సహకారంతో 'పెడల్ ఫర్ పింక్ 2025 సైక్లథాన్'ను విజయవంతంగా నిర్వహించింది. హైదరాబాద్ నలుమూలల నుండి సైక్లింగ్ కమ్యూనిటీలు, కార్పొరేట్‌లు మరియు స్థానిక సమూహాల సభ్యులు 300 మందికి పైగా సైక్లింగ్ ప్రియులు పాల్గొని రొమ్ము క్యాన్సర్ గురించి సకాలంలో గుర్తించాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన పెంపొందించారు. ఈ యొక్క సైక్లింగ్ ర్యాలీ సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి ప్రారంభమై, హైదరాబాద్ ఐటి కారిడార్ మీదగా విప్రో సర్కిల్ వరకు వెళ్లి తిరిగి హాస్పిటల్ చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టిస్ట్, ట్రైనర్, ఆర్టిస్ట్ అయిన ధాస్యం గీతా భాస్కర్ మాదాపూర్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితి రాజ్ హాజర అయ్యి మద్దతుగా సైక్లిస్టులతో కలిసి ప్రయాణించడం స్ఫూర్తిదాయకం. భారతదేశంలో మహిళల ఆరోగ్య సమస్యలలో రొమ్ము క్యాన్సర్ అత్యంత ప్రధానమై నదిగా ఇది మొత్తం క్యాన్సర్ కేసులలో 28.8% మహిళల్లో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా నిలిచింది. నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ ద్వారా ఓపెన్ నెట్‌వర్క్‌లో ఇటీవల ప్రచురించబడిన అధ్యయనంలో హైదరాబాద్ నగరంలో రొమ్ము క్యాన్సర్ సంభవం అత్యధికంగా ఉంది. ఇక్కడ ప్రతి 100,000 మంది మహిళలకు 54.0 చొప్పున వయస్సు-సర్దుబాటు సంభవం రేటు నమోదైంది. మారుతున్న జీవనశైలి, ఊబకాయం, నిశ్చల అలవాట్లు, మద్యపానం, ఆలస్యంగా ప్రసవం, త్వరగా రుతుస్రావం, ఆలస్యంగా మెనోపాజ్ తల్లిపాలు ఇవ్వకపోవడం వంటి కారణాల వల్ల పట్టణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ పెరుగుతున్నట్లు సూచిస్తుంది. ఈ సందర్భంగా, సీనియర్ కన్సల్టెంట్, మెడికల్ ఆంకాలజీ, డాక్టర్ కె.వి. కృష్ణమణి ప్రసంగిస్తూ, రొమ్ము క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో ముందస్తు స్క్రీనింగ్ నివారణ చర్యల ప్రాధాన్యతను స్పష్టం చేశారు. ఆయన మాటల్లో: "రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన కేసులలో సకాలంలో సమర్థవంతమైన చికిత్సకు ప్రారంభ దశలోనే వ్యాధిని నిర్ధారించడం అత్యంత కీలకమైన అంశం. హార్మోన్ల




కారకాలు, మారుతున్న జీవనశైలి అలవాట్లు, అలాగే జన్యుపరమైన అంశాలు రొమ్ము క్యాన్సర్ సంభవాన్ని పెంచడానికి ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయి. అయినప్పటికీ, నిరంతర వ్యాయామం, సమతుల్య ఆహారం మామోగ్రఫీ ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా ఈ క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు." ఈ సందర్భంగా పురుషులు, 40 ఏళ్లలోపు మహిళలు 40 ఏళు పైబడిన మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మూడు వేర్వేరు స్క్రీనింగ్ ప్యాకేజీలను కూడా ప్రారంభించింది. ఈ ప్యాకేజీలు స్క్రీనింగ్‌ను సులభంగా అందుబాటులోకి తీసుకురావడం త్వరగా వ్యాధిని గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు మరియు మామోగ్రఫీ స్క్రీనింగ్‌లు చేయించుకోవాలని %ూూ×% సూచిస్తోంది. "పెడల్ ఫర్ పింక్ సైక్లథాన్‌కు లభించిన అపారమైన ప్రజాదరణతో, ముందస్తు గుర్తింపు, ఆరోగ్యకరమైన జీవన విధానం, మరియు క్యాన్సర్ రహిత సమాజాల లక్ష్యాన్ని చేరుకోవడంలో మా నిబద్ధత మరింత దృఢపడింది. ఈ సామాజిక స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా ముందుకు తీసుకువెళ్తాం అని అన్నారు.

# లంకల దీపక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## మియాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారం



మాదాపూర్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మియాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని విమర్శించారు. నియోజకవర్గంలో చాలా వరకు విద్యావంతులు , ఉద్యోగులు ఉన్నారని, ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జె. శ్రీను బూత్, అధ్యక్షుడు, వినాయక రాజ్, పార్నంది నాగులు, జె రాము, లలిత, సుమలత, విజేందర్ సింగ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ బీసీ సంఘం సెక్రటరీగా ఎత్తిరి బీమ్ రాజు నియామకం



హయత్ నగర్, మేజర్ న్యూస్: జాతీయ బీసీ సంఘం సెక్రటరీగా ఎత్తిరి బీమ్ రాజ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ రాజ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి బాధ్యతలను అప్పగించిన జాతీయాధ్యక్షుడు కృష్ణయ్య, సహకరించిన బీసీ సంఘం యువజన విభాగం అధ్యక్షులు జూలపల్లి అంజి, రాష్ట్ర నాయకులు నీలం వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభివృద్ధి, హక్కుల కోసం పోరాడతానని అన్నారు.

### మంత్రి జూపల్లిని మర్యాద పూర్వకంగా కలిసిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ సాంస్కృతిక శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావును అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్నాదం మంత్రికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

**కుల్కచర్ల, మేజర్ న్యూస్**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఊరడి లక్ష్మి కి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, నాగని ఎల్లయ్య, నాయకులు ఊరడి వెంకటయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, మిద్దె భీమయ్య, ఐలగారి కృష్ణయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM VI ADDITIONAL JUDICIAL MAGISTARTE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT AT LB NAGAR**
O.S.No. 1174 OF 2025
BETWEEN:
1. Rangavajhula (Narumanchi) Geetha Mahalaxmi, w/o late R.V.Panduranga Sarma, Aged 54 years, Occ: Housewife R/o. Plot NO.76A, H.No.2-3-322 Sri Sainagar, Road No 4, Nagole Post. Hyderabad 500068 (AADHAR NO.9275 1183 0476). 2. Rangavajhula Sribharadwaj, S/o late Panduranga Sarma, Aged 35 years, Occ: Private Employee R/o. Plot NO.76A, H.No.2-3-322, Sri Sainagar, Road No.4, Nagole Post, Hyderabad 500068 (AADHAR NO. 6833 3581 3382).
3. P.SriVedavalli, W/o P.N.Raghuram, D/o. late R.V.Panduranga Sarma Aged 38 years, Occ: Private Employee, R/o. No.67, 1st Cross, Banjara Orchards, Banjara Layout, Near Banjara Bakery, Horamavu, Bangalore, South Bengaluru, Karnataka 560043 (AADHAR NO. 2797 8830 5577 ...Plaintiffs
AND
1. The Tahsildar, Uppal Mandal, Medchal Malkajigiri District
2. ALL CONCERNED ...Defendants
To
All Concerned Defendant No.2
Whereas the plaintiffs have instituted the above suit to declare them as only surviving legal heirs of late Sri Rangavazhula Venkata Panduranga Sarma, who died intestate on 01.06.2025. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on the day of November, 2025, at 10.30 am. in the forenoon to answer claim and further you are hereby directed to file on that day a written statement of your defense and to produce on said day all documents in your possession or power upon which you base your defence.
Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as ex-parte.
Place: Hyderabad
Date: 25-10-2025
(BY ORDER OF THE COURT)
**N.V.ANANTHA KRISHNA,** Advocate.
Plot No.80, Sri Sainagar, Road No.4,
Nagole Post, Hyderabad 500068

# భారతీయ ఆచార వ్యవహారాలను ఒరవడిగా ముందుకు తీసుకెళ్లాలి

## తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి సిరికొండ మధుసూదనాచారి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : సమాజంలో మారుతున్న స్థితిగతులే కాకుండా భారతీయ సంస్కృతి ఆచార వ్యవహారాలను పలు సాంస్కృతిక స్వచ్ఛంద సంస్థలు ఒరవడిగా ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ 8వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా కల్చరల్ ఫెస్ట్ 2025ను రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి పాల్గొని ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణుడు డా. శివ నరసింహన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులను చూస్తున్నామని పేర్కొన్నారు. భారతీయ కుటుంబ విలువలను భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ.. ఉజ్వల సంస్థ అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి సేవ భారతి అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రామా అగ్రోటెక్ ఇండియా ఎల్ఎల్ సి డైరెక్టర్ అనిల్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ నల్లగొండ సామ్యూల్ జాకప్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వికారాబాద్ బి. సత్యనారాయణ , కేరళ మహాశాస్త్ర తంత్ర పీఠం బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ తాంత్రి, సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

# విద్యార్థులకు జామెట్రీ బాక్సులు..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి నేడు రాంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జామెట్రీ బాక్సులను దమ్మలవలం రామా రావు సౌజన్యంతో అందించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు జమెట్రీ బాక్సులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే విషయం ఆమె దృష్టికి వచ్చినట్లు తెలియచేశారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల కు తమ సంస్థ తరపున నగదు పారితోషికం ఇస్తున్నట్లు తెలియ చేశారు.ఈ కార్యక్రమం లో రమణ,పాఠశాల ఉపాధ్యాయులు మాధవి,భవాని పాల్గొన్నారు

### ఘనంగా బీజేపీ యువ నాయకులు

# వీరు యాదవ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ బిజెపి నాయకులు వీరు యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ రామ్ నరేష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ ప్రజల పక్షాన కొట్లాడుతుంది. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుంది అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులు, అభిమానులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలి

## పీఠాధిపతి విద్యాశంకర భారతి మహా స్వామి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు తరుచు అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని పుష్పగిరి మహాసంస్థాన్ పీఠాధిపతి అభినవోద్ధండ విద్యాశంకర భారతీ మహాస్వామి అన్నారు. సికింద్రాబాద్ శ్రీనివాసనగర్ శ్రీగిరి పద్మావతి గోదా సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేకంలో భాగంగా శనివారం నిర్వహించిన వాస్తు శాంతి, పర్యగ్నీకరణ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అనుగ్రహభూషణం చేశారు. అనంతరం వేదపండితుల నేతృత్వంలో యాగశాల, ద్వారతోరణ , ధ్వజ, అర్చన, అగ్నిప్రతిష్ఠ, పూర్ణాహుతి, విష్ణుసహస్రనామార్చన, వేద పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 26 వ తేదీ ఆదివారం బింబపరీక్ష శాంతిహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.ఓ. రాజేష్ కుమార్, కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, తమ్మన వేణుగోపాలరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖస్థపలి వలినాయగం, కమిటీ ప్రతినిధులు బాల భాస్కర్, ఆత్మరామసూర్యసుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, శివశంకరన్, నారాయణన్, సుజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మిరియాల రాఘవరావు పిలుపు





చందానగర్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో యూసుఫ్‌గూడా, ఎర్రగడ్డ వెజిటబుల్ మార్కెట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ వద్ధతా,ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిరియాల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ లు కూడా సభలో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలు వివరిస్తూ, నవీన్ యాదవ్ ని గెలిపించడం ద్వారా ప్రజల భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు.అనంతరం మిరియాల రాఘవరావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.నవీన్ యాదవ్ యువ నాయకుడు ప్రజలతో మమేకమై పనిచేస్తూ, జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తారని , ఐకమత్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని మరోసారి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలి" అని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో గాలి అనిల్, విష్ణుమూర్తి, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కృష్ణ, యాదయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రీమన్నారాయణ పారాయణం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : గడ్డి అన్నవర క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో, కార్తీక శుద్ధ చవితి శనివారం ఉదయం 9:30 నిమిషాలకు శ్రీమన్నారాయణీయం పారాయణం ( సత్సంగం) నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి అన్నవర క్షేత్ర వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ దేవరం లింగారెడ్డి, కోశాధికారి వక్కలంక శ్రీనివాసరావు తెలిపారు. గీతా చార్య సేవా సమితి ఆధ్వర్యంలో భాగవత సుధా నిధి అరుణ కరణం శిష్య బృందం చే, శ్రీమన్నారాయణియం పారాయణం( సత్సంగం) భగవత సుధా నిధి అరుణ కరణం శిష్య బృందం చే మద్దూరి సావిత్రి నారాయణ తత్వం గురించి ప్రశాంగించారు. ఈ సత్సంగ కార్యక్రమం విజయవంతం చేసిన పద్మజా రాయ్ ను ఛైర్మెన్ లింగారెడ్డి, కోశాధికారి వక్కలంక శ్రీనివాస రావు సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని పారాయణ భక్తులు వీక్షించి పరవశించారు., కార్యక్రమ అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినది, చైర్మన్ దేవరం లింగారెడ్డి, కోశాధికారి వక్కలంక శ్రీనివాసరావు దేవాలయం లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము మీరు ఎప్పుడైనా ఇలాంటి శ్రీమన్నారాయణీయం పారాయణం దేవాలయం లో చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యనిర్వాహక కార్యదర్శి భాషపాక సంతోష్ కుమార్, మాజీ చైర్మన్ కుమారస్వామి.



# తారనగర్ బాలాజీ మందిర్‌లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారనగర్ లో గల శ్రీ బాలాజీ మందిర్ లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో జరిగిన పూజ కార్యక్ర మంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివా సరావు సీనియర్ నాయకులు రఘు నాథ్ రెడ్డి ,నాయకులు ఎండీ ఇబ్రహీం,ఓర్సు వెంకటేష్, నటరాజ, మార్వాడి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : కొమిరిశెట్టి సాయిబాబా





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విధి నిర్వహణలో విద్యార్థులకు అందించిన సేవలు సమాజంలో మంచి గుర్తింపు ఇస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు.శనివారం డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలాదేవి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హతలున్న ఉపాధ్యాయులతో కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మన అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సరిత , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి , మండల విద్యాధికారి వెంకటయ్య ,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమంతు , ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు ,నరహరి , రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం , %జీ%. శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ , సయ్యద్ ,టియూపిఎస్ అధ్యక్షుడు రామచందర్ ప్రధాన కార్యదర్శి మన్యంకొండ , శివ శంకర చారి,,ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షేక్‌పేట్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

## నవీన్ యాదవ్‌కి అడుగడుగునా నీరాజనం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, టిపిసిసి తెలంగాణ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజల్లో విశేష ఉత్సాహం నెలకొంది. ఇంటింటికి చేరి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్ర మాలు, ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు.. అలాగే నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పైన ఓటు వేసి వేయించి మన పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు.. కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు..



# యోగా చేయండి.. ప్రశాంతమైన జీవనం పొందండి : ఏసీపీ నరేష్ రెడ్డి

## భవిష్యత్ తరాలకు డబ్బులను అందిచమే కాదు.. ఆరోగ్యాన్ని అందించాలి : ప్రసాద్ గురూజీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజంలో అశాంతి, అస్థిరత పెరుగుతుందని, దీనికి విరుగుడుగా యోగాతోనే శాంతి సిద్ధిస్తుందని బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి అన్నారు. బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, జగద్గిరిగుట్ట పోలీసులకు యోగ తరగతులు బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్రసాద్ గురూజీ బృందంతో ప్రత్యేకమైన యోగ ప్రాణాయామం మెడిటేషన్ సూర్య నమస్కారాలు శిక్షణ తరగతులు నిర్వహిం చారు .ఈ సందర్భంగా ప్రసాద్ గురూజీ మాట్లాడుతూ దైనందుకు జీవితంలో యోగ ఎంతో అవసరం అని మానసిక ఒత్తిడిని శారీరక సామర్థ్యాన్ని పెంచుకో వడానికి యోగ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు డబ్బులను అందిచమే కాదు.. ఆరోగ్యాన్ని అందించాలని తెలిపారు. యోగాతోనే క్రమశిక్షణ అలవడుతుందని, నేను అనే భావన మనంగా మారుతుందని, మనం అనేది మానవత్వాన్ని పెంచుతుందని తెలిపారు. అనంతరం బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ ఎంతో అవసరమని తప్పనిసరిగా అందరూ యోగ చేయాలని వివరించారు. ఈ



కార్యక్రమంలో బాలనగర్ సీఐ నరసింహ రాజు, సనత్ నగర్ సీఐ, జీడిమెట్ల మల్లేశం, జగద్గిరిగుట్ట వెంకటేశం సిబ్బంది పాల్గొన్నారు.

# బాపు ఘాట్‌లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసం ప్రార్థన సభ

**ఖైరతాబాద్‌ మేజర్ న్యూస్** : రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బాపు ఘాట్‌లో ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమం నిర్వహించే ందుకు వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్ణయించింది. ఈ కార్యక్రమం నవంబర్ 1వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుంది. కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందు కోసం టూరిజం శాఖ, జీహెచ్ఎంసీ, జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కమిషన్ కోరింది.బాపు ఘాట్‌లో బాపూజీ చితాభస్మం భద్రపరిచిన సమాధి వద్ద జరిగే ఈ కార్యక్రమంలో ప్రార్థనలతో పాటు బాపూజీ భజనలు ఆలపించనున్నారు.

# మీ కాలనీ సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తా

## కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహదేవ్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం మహదేవ్ కాలనీవాసులు కార్పొరేటర్ ను కలిసి సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారి కాలనీ సమస్యలను వివరించారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ, అధి కారులతో కలిసి మీ కాలనీలో పర్యటించి సాధ్యమైనంత త్వరగా మీ కాలనీలోని సమ స్యలను పరిష్కరిస్తానని ఆమె హామీనిచ్చా రు. ఈ కార్యక్రమంలో మహదేవ్ కాలనీ వాసులు పుష్పరాజు, రామిరెడ్డి, బీరప్ప, రామకృష్ణ, బీజేపీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వోక్సెన్ యూనివర్శిటీ 5వ కాన్వొకేషన్

## 800 మందికి పట్టాలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వోక్సెన్ యూనివర్శిటీ 5వ కాన్వొకేషన్ వేడుక ఘనంగా జరిగింది. ప్రధాన అతిథిగా హాజరైన స్టాన్ఫోర్డ్ ప్రొఫెసర్, ప్రముఖ వైద్య శాస్త్రవేత్త డా. జాన్ పి.ఎ. ఇయొనిడిస్‌కు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. డా. ఇయొనిడిస్ మాట్లాడుతూ "మానవ పురోగతిని కేవలం సాంకేతికతతో కొలవలేము. గౌరవం, బాధ్యత, మానవతతో కూడిన అభివృద్ధే నిజమైన పురోగతి" అన్నారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అత్యధిక శాస్త్రీయ పబ్లికేషన్లు చేసే దేశమని, 2029 నాటికి అమెరికాను అధిగమించే అవకాశం ఉందని తెలిపారు. బిజినెస్, టెక్నాలజీ, ఆర్ట్స్, లిబరల్ ఆర్ట్స్, ఆర్కిటెక్చర్ విభాగాల నుండి 800 మందికి పైగా విద్యార్థులు పట్టాలను స్వీకరించారు. చాన్సలర్ ప్రవీణ్ కె. పులా మాట్లాడుతూ "విజయం వ్యక్తిగతం కాదు, సమాజానికి ఉపయోగపడేది కావాలి. మానవ విలువలను ఎల్లప్పుడూ ముందుంచండి" అని విద్యార్థులకు సూచించారు.రిజిస్ట్రార్ అభిజిత్ షిరోద్కర్ వార్షిక నివేదిక విడుదల చేశారు. ఇందులో 450 పరిశోధన పత్రాలు, 60 పేటెంట్లు, 190 అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఉన్నాయని తెలిపారు.వోక్సెన్ కాన్వొకేషన్ విద్యా ప్రామాణికత, ఆవిష్కరణ, సామాజిక బాధ్యత పట్ల విశ్వవిద్యాలయం కట్టుబాటును మరోసారి నొక్కి చూపించింది.

# ఐడియాథాన్ ఫైనల్స్‌లో పాల్గొంటున్న గీతం జట్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీహెచ్)లో నిర్వహిస్తున్న యూత్ స్పీక్: ఐడియాథాన్ 2025 ఫైనల్స్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యా ల యం, హైదరాబాదుకు చెందిన 13 జట్లు పాల్గొంటున్నాయి. ఏఐఈఎస్ఈసీ (ఆచరణాత్మక అనుభవాల ద్వారా యువత తమ నాయకత్వ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒక ప్రపంచ వేదిక) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం, జీ-ఎలక్ట్రా ప్రాథమిక ఎంపికను విజయవంతంగా పూర్తిచేశాయి. యువ ఆవిష్కర్తలకు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్డీజీస్) పరిష్కరించే కార్యాచరణ పరిష్కారాలను ప్రతిపాదించడానికి దీనిని సంకల్పించారు. ఐఐటీహెచ్ లో జరిగే ఫైనల్స్ లో హ్యాకథాన్, నిపుణుల కార్యశాల, ప్యానెల్ చర్చలు, విలువైన నెట్ వర్కింగ్ అవకాశాలు ఉంటాయి. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన అనుభవాన్ని పొందడానికి, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందేందుకు ఇది తోడ్పడనుంది.గీతంలో జరిగిన ప్రాథమిక రౌండ్ పోటీలలో పలు విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, స్థిరమైన అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రదర్శించారు.

# మూడు పార్టీలను మట్టి కరిపిస్తాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బిసి, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీలను మోసం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బుద్ధి చెప్తామని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం ఫ్రంట్ నేతలు అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫ్రంట్ అడ్వైజర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ , చైర్మన్ సనావుల్లాఖాన్ తో కలిసి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజారిటీ ఓటు బ్యాంకు గా ఉన్న ముస్లింలను కాదని ఇతర వర్గాలకు ప్రధాన పార్టీలు టికెట్ ఇవ్వడం సరికాదని హెచ్చరించారు. జనాభాలో 90 శాతం ఉన్న తమను రాజ్యాధికారానికి దూరం చేస్తున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన 33 హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ పార్టీలను రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఘోరంగా ఓడిస్తామని వెల్లడించారు. బీసీ, ఎస్సీ ,ఎస్టీ, ముస్లిం ఫ్రంట్ ద్వారా రానున్న రోజుల్లో తెలంగాణలో రాజకీయం చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వంలో ముస్లిం మంత్రి లేకుండా పాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్స్ సీఎల్ యాదగిరి, కేజీ రమేష్, అన్వర్ పటేల్, ఎండి ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు

## న్యూరో అత్యవసర పరిస్థితులపై ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎంకాన్ 2025 సదస్సు,

### సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (సెమి) సహకారంతో నిర్వహణ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: "ప్రాణాంతక న్యూరో అత్యవసర పరిస్థితులను వేగంగా గుర్తించడం, వాటి చికిత్స" అనే అంశంపై సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (సెమి) సహకారంతో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎంకాన్ 2025 సదస్సును శనివారం విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ ఎమర్జెన్సీ ఫిజిషియన్లు, న్యూరాలజిస్టులు, ఇంటెన్సివిస్టులు,ఇతర విభాగాల వైద్యనిపుణులందరినీ ఒక చోటుకు చేర్చి, న్యూరో అత్యవసర కేసుల చికిత్సలో కొత్త టెక్నాలజీలు, ప్రస్తుతం ఉన్న ట్రెండ్లపై రోజంతా చర్చించారు. ఈ వర్క్షాప్లో కేసుల వారీగా చర్చలు జరిగాయి. ముఖ్యంగా న్యూరోసర్జరీ కేసుల్లో చాలావరకు అత్యవసరంగా చికిత్సలు చేయాల్సినవి ఉంటాయని, అలాంటి సమయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ముఖ్యమని చెప్పారు. ఇందులో చర్చించిన అంశాల్లో ముఖ్యమైనవి.. ఈ వర్క్షాప్ గురించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ, కార్యక్రమ ప్యాట్రన్ డాక్టర్ కె. హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ, "అత్యవసర చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండడమే చావు బతుకుల మధ్య తేడాను నిర్ణయిస్తుందని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో మేం నమ్ముతాము. న్యూరో అత్యవసర పరిస్థితుల్లో సమస్యను వేగంగా గుర్తించడం, అన్నివిభాగాల సమన్వయంతో చికిత్స చేయడం చాలా కీలకం. ఎంకాన్ లాంటి సదస్సులతో ఎమర్జెన్సీ విభాగం వైద్యులు ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చే సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్ గురించి తెలుసుకోవచ్చు. సెమి భాగస్వామ్యంతో ఇంత కీలకమైన బాధ్యతలను నిర్వర్తించినందుకు మేమెంతో గర్విస్తున్నాం" అని చెప్పారు. ఎంకాన్ 2025 అకడమిక్ ఛైర్, ఈవెంట్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎస్. శ్రీనాథ్ కుమార్ మాట్లాడుతూ, "న్యూరో అత్యవసర పరిస్థితులపై నిర్వహించిన ఈ ఎంకాన్ 2025 ప్రీకాన్ఫరెన్స్ అత్యున్నత ప్రమాణాలను సృష్టించింది. అత్యంత సంక్లిష్టమైన న్యూరోలాజికల్ భావనలను ప్రాక్టికల్గా, రోగులకు ఎమర్జెన్సీ వైద్యం ఎలా అందించాలో ఈ సెషన్లో అందరూ చాలా సమగ్రంగా వివరి ంచారు. మన దేశంలో ఉన్న అన్ని ఆస్పత్రుల ఎమర్జెన్సీ విభాగాలలో న్యూరో క్రిటికల్ కేసులకు అత్యంత వేగంగా, నైపుణ్యంతో, పూర్తి ఆత్మవిశ్వాసంతో చికిత్స చేయడానికి ఎప్పుడూ సన్నద్ధంగా ఉండేలా చేయాలన్నది మా లక్ష్యం" అని వివరించారు. న్యూరో అత్యవసర కేసులలో సమస్యను త్వరగా గుర్తిం చడం, నిర్మాణాత్మక అంచనా, అన్ని విభాగాల సమన్వయంతో చికిత్స చేయడం ద్వారా ప్రతి నిమిషాన్నీ విలువైనదిగా భావించాలన్న విషయాన్ని ఈ సదస్సులో ప్రధానంగా చెప్పారు. వృత్తిపరమైన అవగాహనను ఎప్పటికప్పుడు పెంచు కోవ డం, అందరితో కలిసి నేర్చుకో వడంపై దృష్టిపెట్టిన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సెమి తో భాగస్వామ్యం ద్వారా దేశం లో ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తన నాయ కత్వ స్థానాన్ని నిరూపించుకుంది. ఈ సదస్సుకు సెమి జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ పాటిబండ్ల సౌజన్య ముఖ్య అతిథిగా విచ్చే శారు. ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగంలో విద్యా ప్రమాణాలను పెంపొందించడం, అకడమిక్ సహకారాల ద్వారా క్లినికల్ నైపుణ్యాన్ని పెంచడంలో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి చేస్తున్న కృషిని ఆమె ప్రశంసి ం చారు. కార్యక్రమంలో న్యూరోసర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెం ట్ డాక్టర్ రం గనాథం పైడిపెద్దిగారి పాల్గొని ప్రత్యేకంగా ప్రసంగించారు. ఇంకా.. డాక్టర్ వై.మురళీకృష్ణ, డాక్టర్ నీలోఫర్ అలీ, డాక్టర్ వివేక్ పొట్లూరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో అక్రమ డబ్బు, మద్యం పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలకు ముందు అక్రమ డబ్బు, మద్యం పంపిణీ పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, బిఆర్కె భావం లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి ఎన్నికల అక్రమాలపై శనివారం ఆప్ ప్రతినిధి బృందం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్య పెట్టడానికి ప్రధాన రాజకీయ పార్టీలు బహిరంగంగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఓటర్లకు లంచం ఇవ్వడం స్వేచ్ఛగా మరియు న్యాయంగా ఎన్నికలకు విఘాతం కలిగించడమేనని అన్నారు. జూబ్లీ హిల్స్ ఓటర్లకు లంచం ఇవ్వడంలో ప్రధాన రాజకీయ పార్టీలు పోటీ పాడడం తరచుగా ప్రజాస్వామ్య క్షీణతకు దారితీస్తుందన్నారు. అక్రమంగా డబ్బు పంపిణీ చేయడాన్ని అరికట్టడంలో ఎన్నికల అధికారులు, పోలీసులు పూర్తిగా విఫలమౌతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి తక్షణమే స్పందించి కఠినమైన నిఘా చర్యలు చేపట్టి ఉప ఎన్నికలు సాఫీగా జరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, ఎంఏ. మజీద్, జావీద్ షరీఫ్, దర్శనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 21 రోజులపాటు మహా కోటి దీపోత్సవం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హరిహరుల మహాకోటి దీపోత్సవం ను కార్తీక మాసమును పురస్కరించుకొని ఈనెల 30 నుంచి నవంబర్ 20 వరకు పటాన్ చెరు లో 21 రోజులపాటు నిర్వహిస్తున్నామని సంస్కృతి నిర్మాణ ట్రస్ట్ చైర్మన్ దోర్భల గుణాకర శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హరిహరుల మహాకోటి దీపోత్సవంలో 12 జ్యోతిర్లింగాలు, దశావతారాలు భక్తులకు దర్శనం ఇస్తాయని అన్నారు. హరిహరులకు విశేష మాసమైన కార్తీక మాసం లో దీపాలు వెలిగించి హరిహరుల కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.తాము కల్పిస్తున్న ఉచిత ప్రవేశ అవకాశాన్ని భగవద్ బంధువులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కోటి దీపోత్సవ పోస్టర్ ను కార్యనిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు దోర్భల సదానంద శర్మ , కొత్త వినయ్ గుప్త, శ్రీధర్, ప్రశాంత్ పుట్టపర్తి, ప్రవీణ్ పన్నాల, నాగేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## సత్కారం..!




మనం ఫౌండేషన్ వారి తరపున త్యాగరాయగానసభ హైదరాబాదు లో శతాధిక గ్రంథ రచయిత, ప్రముఖ పండితుడు, కవి, డాక్టర్ రజినీ గంగాధర్ గారి సన్మాన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తున్న ప్రముఖ తెలుగురచయిత, అనువాదకుడు, కవి. సాహిత్య భూషణ్ అవార్డు గ్రహీత మొహమ్మద్ అబ్దుల్ రషీద్ ను సంస్థ సత్కరించింది.

: ముషీరాబాద్ మెజర్ న్యూస్

## యూసఫ్ గూడలో నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ పార్టీకి శ్రీకృష్ణ నగర్‌లో అడుగడుగునా నీరాజనం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణానగర్ లోని కిరాణం షాపులు, ఇస్త్రీ షాపులు, .టైలర్ షాపుల యజమానులను ప్రతి గడప గడపకు వెళ్లి నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపైన ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, మహిళా నాయకులు ఆదిలక్ష్మి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కెసిఆర్ క్షమాపణ చెప్పాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ బీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి గా ఉన్న నవీన్ యాదవ్ ను రౌడీ అన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలను అవమానించడం కేసిఆర్ కు కొత్త కాదని, గత చరిత్ర చూస్తే తెలుస్తుందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ , ఆలే నరేంద్ర ,ఈటల రాజేందర్, విజయశాంతి వంటి ఎందరో బీసీలను అవమానించిన చరిత్ర కెసిఆర్ కు ఉందని గుర్తు చేశారు. శనివారం ఆయన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేష్ చారి, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మని మంజరి సాగర్, విద్యావంతుల వేదిక ప్రతినిధి ప్రొఫెసర్ బాగయ్యలతో కలిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచిన బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు పై ఉన్న ముందస్తు సమాచారంతో కెసిఆర్ అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నాడని అన్నారు. తన పార్టీ అధికారక సోషల్ మీడియా అకౌంట్లో రౌడీ , గూండా అంటూ రాయిస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నట్లుగా వెల్లడించారు. అభ్యర్థి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ జూబ్లీహిల్స్ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు, పేదల కోసం పోరాటాలు చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నాడని వెల్లడించారు. బీసీ బిల్లుకు, బీసీల బందుకు మద్దతు తెలపని కేసీఆర్, ఏనాడో బీసీ సమాజం ఆయనను తమ వ్యతిరేకిగా గుర్తించారని అన్నారు. నవీన్ యాదవ్ పై చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీల చేతిలో ఓటమి తప్పదని హెచ్చరించారు. కెసిఆర్ మాటలు తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీలను అవమానించేవిగా ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో బీసీ జాగృతి అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ , అఖిల భారత విశ్వకర్మల అధ్యక్షుడు జగన్నాథం, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మల్లయ్య, మహిళా విభాగం కార్యదర్శి సమతా యాదవ్, నేతలు చంద్రయ్య ,భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవాస్తవాలు ప్రచారం చేస్తున్న యూట్యూబర్లపై లీగల్ చర్యలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్:హెచ్‌కే పర్మినెంట్ మేకప్ క్లినిక్‌పై సోషల్ మీడియా వేదికగా అవాస్తవాలు, నిరాధరామైన విషయాలు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానెళ్ళపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని హెచ్‌కే పర్మినెంట్ క్లినిక్ వ్యవస్థాపకురాలు హర్షిత వెల్లడించారు. శనివారం ఫిలింఛాంబర్‌లో విలేకరుల సమావేశంలో ఆమె లీగల్ అడ్వయిజర్ నాగురు బాబుతో కలిసి మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. కొరియా నుంచే తాము ఎక్కువగా వైద్య పరికరాలను దిగుమతి చేసుకొని నిబంధనలు పాటిస్తూనే వైద్యాన్ని చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ నర్సింహారావు మాట్లాడుతూ హెచ్‌కే పర్మినెంట్‌మేకప్ క్లినిక్‌లో నిష్ణాతులైన వైద్యులతో వైద్యం అందిస్తున్నప్పటికీ కొంత మంది కావాలని కుట్రపూరితంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని వారిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై పోలీసులు విచారణ చేస్తున్నారని కేసు కూడా నమోదైందని తెలిపారు.

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధుల ఎంపిక

## నియామక పత్రాలు అందజేసిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం నూతన ప్రతినిదులను ఎంపిక చేశారు. మంచిర్యాల జిల్లా అధ్యక్ష- ప్రధాన కార్యదర్శులు శ్రీ రాముల గంగాధర్, మునిగంటి శ్రీనివాస్ చారి సమక్షంలో మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలానికి చెందిన కర్ణకంటి నర్సింహ్మాచారిని మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా, తేలుకుంట్ల రాజచారిని మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా, ఉప్పల్ ప్రాంతానికిచెందిన కర్ణకంటి వీర బ్రహ్మచారిని రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, బడంగ్‌పేటకి చెందిన జగదీశ్వరాచారి ని రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తు నియామక పత్రాలు అందజేశారు. విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి, విశ్వబ్రాహ్మణుల ఐక్యతకు మహాసభ ప్రతినిధులు ముందుకు సాగాలని ఈ సందర్భంగా జగన్నాదం సూచించారు. ఈ కార్యక్రమంలో కౌలె అభిషేక్, జగదీశ్వరాచారి, వీర బ్రహ్మచారి, లక్ష్మణచారి, విజయదుర్గ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం రామాలయంలో నేడు బ్రాహ్మణ వధూ వరుల 17వ వార్షిక వివాహ పరిచయ వేదిక

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబ్రాహ్మణ వధూవర పరిచయ వేదిక వనస్థలిపురంలోని గరుద్వారా ప్రక్కన ఉన్న రామాలయంలో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్‌రావు, నందిరాజు లక్ష్మీనారాయణ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛీఫ్ కో ఆర్డినేటర్, బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోసల్ సర్వీసు బసవరాజు శ్రీనివాస్ హాజరై పరిచయ వేదిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. వేదిక వద్ద స్పాట్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసినట్లు సొసైటీ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతిరావు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలోని అవివాహిత వధూవరులు శాఖా బేదం లేకుండా ఈ సదవకాశాన్ని తమ జీవిత భాగస్వామి కోసం సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ సంఘటనా కార్యదర్శి పోగుల రాంబాబు విజ్ఞప్తి చేశారు. అవివాహిత పురోహితులు, అర్చకులు, వేద పండితులు ఉచితముగా వారి వివరములు స్పాట్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చని వేదిక కన్వీనర్ చంద్రశేఖర్‌రావు తెలిపారు. వధూవరులు, తల్లిదండ్రులు, వివాహ సమాచార కేంద్ర నిర్వాహకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎన్.వి. రమణారావు స్థానిక అడ్వకేట్ అసోసియేషన్ సంఘటనా కార్యదర్శి కోరారు.

# నేడు ఏపి సెక్రటేరియట్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ సచివాలయనగర్ సర్వ సభ్య సమావేశం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఏపి సెక్రటేరియట్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ సచివాలయనగర్ సర్వ సభ్య సమావేశం ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం 11.30 గంటలకు సచివాలయనగర్ సీనియర్ సిటిజన్ ఫోరం బిల్డింగ్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

## ఏరియా ఆసుపత్రికి వైద్య పరికరాల అందజేత సందర్భంగా ముద్దగౌని సుమన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసమాజ హితం కోరుతు ప్రతి ఒక్కరు తమకు చేతనైనంతలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దగౌని సుమన్‌గౌడ్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సుమన్‌గౌడ్ శనివారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం ఏరియా ఆసుపత్రికి బిసి మీటర్లు, చిన్న పిల్లల కోసం నెబలైజర్ మిసన్లను అందజేశారు. ఈ సందర్భంగా సుమన్‌గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగానే ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ నాగేందర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ, ఆర్ఎంఓ జయమాల, నాయకులు జగ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలరించిన అన్నమరాజు అంబారిశోపాఖ్యానం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం - వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో 3వ రోజు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిగింది. పండితులు, ప్రవచన కర్త శ్రీ అన్నమరాజు ప్రభాకర్‌రావు చే నిర్వహించిన అంబారిశో పాఖ్యానం ప్రవచనం ఆహుతులను ఆలరించింది. కార్యక్రమానికి భక్తులు, ఆలయ కార్యవర్గ సభ్యులు, ప్రవచన కర్తలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రవచన కార్యక్రమానికి ముందుగా దేవాలయ కార్యవర్గ సభ్యులు యజ్ఞ భగవాన్ అధ్యక్షులు, సుబ్బారావు కార్యదర్శి అన్నమరాజు ప్రభాకర్‌రావును సన్మానించి సత్కరించారు. కార్యక్రమానికి డాక్టర్ సిరిపురపు అప్పారావు, రాఘవేంద్ర శర్మ, తదితర పెద్దలు విచ్చేశారు. కార్యక్రమానికి సహకరించిన దేవాలయ కార్యవర్గ సభ్యులకు, సన్మానించిన పెద్దలకు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన సుగ్గున శ్రీ రాములుకు వనస్థలిపురం భక్త సమాజం తరపున సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో ప్యారడైజ్ జంక్షన్ నుండి డెయిరీ ఫార్మ్ రోడ్ వరకు (%చీఎ-%44) నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ పనుల భాగంగా, ప్యారడైజ్ జంక్షన్ వద్ద ఉన్న జలమండలి కి చెందిన 800 మి.మీ డయా ఎంఎస్ పైప్‌లైన్ విస్తరణ పనులను హెచ్ఎండీఏ చేపడుతోంది.ఈ నేపథ్యంలో, మారేడ్ పల్లి నుండి కంట్రోల్ రూమ్ వరకు ఉన్న ఎంఎస్ పైప్‌లైన్ ను కొత్తగా వేసిన పైప్‌లైన్‌తో స్పోర్ట్స్ గ్రౌండ్, లీ-రాయల్ జంక్షన్, బాలంరాయి వద్ద అనుసంధానం చేయడానికి హెచ్ఎండీఏ జంక్షన్ పనులను చేపడుతోంది.ఈ పనులు అక్టోబర్ 27 సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 28.10.2025 అక్టోబర్ 28 మంగళవారం ఉదయం 6 గంటల వరకు మొత్తం 18 గంటల పాటు ఈ పనులు కొనసాగుతాయి. కాబట్టి ఈ 18 గంటల వరకు కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

1. నల్లగుట్ట, ప్రకాశ్‌నగర్, మేకలమండి, బౌద్ధనగర్, శ్రీనివాసనగర్, పాటిగడ్డ రిజర్వాయర్ పరిధి ప్రాంతాలు.
2. భోలక్ పూర్, కవాడిగూడ, సీతాఫల్ మండి ప్రాంతాలు.
3. హస్మత్‌పేట్, ఫిరోజ్‌గూడ, గౌతమ్‌నగర్ ప్రాంతాలు.
4. బల్క్ వినియోగదారులు: సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ , మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ , బేగంపేట్ విమానాశ్రయం.
5. బాలంరాయి పంప్‌హౌస్, బాలంరాయి చెక్‌పోస్ట్, బోయిన్‌పల్లి మరియు ఏవో సి రైల్వే కాలనీ ( ఎస్సిబి పరిధిలోని ప్రాంతాలు).

నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# ట్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

● రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలి ● ప్రయాణికుల మరణం బాధాకరం ● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ● బస్సు ప్రమాద బాధితులకు కొవ్వొత్తులు వెలిగించి ఆప్ శ్రేణుల నివాళులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ప్రయాణిస్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురై భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరగడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించి రాజీనామా చేయాలనీ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. ట్రావెల్ మాఫియా ను ప్రభుత్వమే ప్రోత్సహించడాన్ని నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ హైదరాబాద్, ట్యాంక్ బండ్, అంబెద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించి కర్నూల్ బస్సు ప్రమాద బాధితులకు కొవ్వొత్తులు వెలిగించి ఆప్ శ్రేణుల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో నడిచే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నాగాలాండ్ లేదా అరుణాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల టూరిస్ట్ పర్మిట్ రిజిస్ట్రేషన్ చేసిన బస్సులను రెగ్యులర్ గా నడిపేందుకు రాష్ట్ర రవాణా శాఖ ఎందుకు అనుమతిస్తున్నారని అయన ప్రశ్నించారు. రవాణా శాఖ అండదండలతోనే ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు పన్ను ఎగవేత లేదా లాభాల కోసం ప్రయాణికుల ప్రాణాలను తీస్తున్నారని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. లంచాలకు అలవాటుపడి హైదరాబాద్ నుండి బయలుదేరే ట్రావెల్స్ బస్సుల భద్రతా ప్రమాణాల అమలుపై పర్యవేక్షణ రవాణా శాఖ చేయకపోవడం కారణంగా భావిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ వైఫల్యమేనని, ఇందుకు కారణమైన వారితోపాటు వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యంపై కఠిన చెర్యలు తీసుకొని, బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ ట్రావెల్ బస్సు సర్వీస్ లను నిషేదించాలని రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు జావీద్ షరీఫ్, దర్శనం రమేష్, రమ్య గౌడ్, రాకేష్ సింగ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిస్వార్థ సేవ చేసే నాయకుడు నవీన్ యాదవ్

## ఆయన సతీమణి వర్షా యాదవ్

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. పేద మధ్య తరగతికి చెందిన ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని గత 30 సంవత్సరాలుగా వారికి ఎల్లప్పుడు అండగా ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న నవీన్ యాదవ్ లాంటి నాయకుని ద్వార జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన సతీమణి వర్షా యాదవ్ ఓటర్లకు సూచించారు. రాబోవు ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్‌తో కలిసి వర్షా యాదవ్ శనివారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్, నవీన్ నగర్ తదితర బస్తీలలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆమే గడగడపకు వెళ్ళి ఉన్నత చదువు, ఆర్థికంగా మంచి భవిష్యత్తు ఉన్న నవీన్ యాదవ్‌కు ఎల్లప్పుడు ప్రజల కోసమే ఆలోచన. తన దగ్గరకు వచ్చిన వారు, స్థానిక ప్రజలు తన దృషికి తీసుకవచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నేను ప్రతీ రోజు గమనిస్తున్నాను. నియోజకవర్గంలోని ప్రతీ గల్లీ అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తు, ప్రజలకు నిస్వార్ధ సేవ చేయాలన్న తలంపుతో ఎన్నికల బరిలో దిగుతున్న నవీన్ యాదవ్ లాంటి నాయకుని ద్వార



మీకు ఎంతో మేలు జరుగుతుంది. నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి మద్దతు తెలుపుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని వర్షా యాదవ్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ నేతలు, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపురూప సృష్టికి ఆత్మను పోసేవాడు కళాకారుడు

### తరగని సంస్కృతికి ప్రతీక కళాకారుడు

### వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె. మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అపూరూప సృష్టికి ఆత్మను పోసేవాడు, తన కలల రంగుల లోకాన్ని చిత్రించే వాడు కళాకారుడు, మట్టిలో ప్రాణం పోసి రాయికి రూపం ఇచ్చి, మనసులోని భావాన్ని పాటగా పలికించి లోకపు పోకడలను తన నృత్యంలో చూపించే అపురూ శిల్పి కళాకారుడు అని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. శనివారం



అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్బంగా నేటి దిన పత్రిక సూర్యతో మూర్తి తన అభిప్రాయాలను వెల్లడించారు. చీకటి తెరపై వెలుగు అక్షరాలు లిఖించి కష్టాన్ని ప్రేమించి, శ్రమని గౌరవించే వాడు, ప్రతి హృదయంలోను స్ఫూర్తిని నింపేవాడు, జీవన పోరాటాలకి రూపమిచ్చే శక్తి కళాకారుడు తరగని సంస్కృతికి ప్రతీక అన్నారు మూర్తి. కళ అనేది వినోద సాధనం క ంటే ఎక్కువ అని మనకు గుర్తు చేస్తుందన్నారు. సమాజాలను అనుసంధానించడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి, భావోద్వేగ స్వస్థతను అందించడానికి ఒక శక్తివంతమైనది కళాకారుడి కళ అని తెలిపారు.

## పట్టణాలను గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం

### -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పట్టణాలను గ్రోత్ హబ్ గా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 138 మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం రూ.2,780 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో నీలిమ శనివారం మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పట్టణాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారన్నారు. ఇప్పటికే ఉన్న మున్సిపాలిటీల విస్తరణతో పాటు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెరుగైన పౌర సదుపాయాలతో పాటు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.ఈ నిధులతో మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల అభివృద్ధి, అంతర్గత రహదారుల నిర్మాణం, వర్షపు నీరు,మురుగు నీటికి డ్రైన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి,చెర్వులు, కుంటల్లో కాలుష్య నివారణ,డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించిన ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల ఏర్పాటు,పార్కుల అభివృద్ధి, కల్వర్టులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం లాంటి అభివృద్ధి పనులు చేపడతారని వెల్లడించారు.

## ఐదు బంగారు పతకాలు సాధించిన రిటైర్డు సీజీఎం

### జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఈడి, రిటైర్డ్ జగన్మోహన్ రెడ్డినీ సన్మానించి అభినందించారు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి లో చీఫ్ జనరల్ మేనేజర్ గా రిటైర్డ్ అయిన సోమ జగన్ మోహన్ రెడ్డి 2025 అక్టోబర్ 11 మరియు 12 తేదీలలో గుంటూరులో నిర్వహించిన 7వ నేషనల్ మాస్టర్స్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో ఐదు బంగారు పతకాలు సాధించారు. జగన్ మోహన్ రెడ్డి 100 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల ఫ్రీ స్టైల్, 200 మీటర్ల ఫ్రీ స్టైల్, 50 మీటర్ల బటర్‌ఫ్లై మరియు ఫ్రీ స్టైల్ రిలే విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు గెలుచుకున్నారు.ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్ స్వయంగా ఆయనను సన్మానించి అభినందించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతిభ, క్రమశిక్షణ మరియు క్రీడా ప్రగతిపట్ల అంకితభావం జలమండలి సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని ఎండీ తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్, చీఫ్ జనరల్ మేనేజర్, సిజిఎం (ఇంజినీరింగ్ ట్రాన్స్‌మిషన్) హోదాలలో విధులు నిర్వహించి, 31-08-2006 నాడు పదవీ విరమణ పొందారు. బోర్డు స్థాపన నాటి నుండి సేవలందించిన వీరు, 75-79 ఏళ్ల వయో విభాగంలో పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన వయసు 77 ఏళ్లు.

## పేద ప్రజల మేలు కోసం సహాయ సహకారాలు అందిస్తా

### ఎమ్మెల్యే తలసాని




అమీర్ పేట,మేజర్ న్యూస్:పేద ప్రజల మేలు కోసం చేపట్టే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు.శనివారం సనత్ నగర్ లోని ఆదిత్య నగర్ కమిటీ హాల్ లో శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా కళ్ళద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది పేదరికం కారణంగా ఆర్ధిక ఇబ్బందులతో సరైన వైద్యం పొందలేకపోతున్నారని చెప్పారు.స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిభిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.శ్రీ మాతా సేవా సమితి ధాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలిచారని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి,సేవా సమితి అధ్యక్షురాలు కుసుమ విజయ,నాయకులు రాజేష్ ముదిరాజ్,షాబాద్ శ్రీనివాస్,సమితి సభ్యులు రమాదేవి,శోభ, రాధిక,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి విస్తృత ప్రచారం
- బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపుతో తెలంగాణ రాజకీయాలు మలుపు
- తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం లక్షలాది కోట్లతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది



హైదరాబాద్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపుతోనే తెలంగాణ రాజకీయాలు మలుపు తిరగనున్నాయని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రచారాన్ని నిర్వహించారు. హైమావతి నగర్ నుండి బూత్ నంబర్స్ 371 372. 373 శాస్త్రి నగర్ లంకల దీపక్ రెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఈ పాదయాత్ర కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్ నరేందర్ రెడ్డి గారు రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి కే దుర్గాప్రసాద్, జిల్లా కోశాధికారి కృష్ణంరాజు శేరిలింగంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఏ గోపాల్ రావు, డి. నర్సింగ్ రావు, ఎర్రగడ్డ డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయకుమార్, వి.వి నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి కే వేణు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సి మమత, ప్రధాన కార్యదర్శిలు డి రేణుక, నీరజ, జూబ్లీహిల్స్ బిజెపి నాయకులు జిల్లా నాయకులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆల్ ఇండియా ఇంటర్-యూనివర్సిటీ మల్లఖంభ్ ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ఇంటర్–యూనివర్సిటీ మల్లఖంభ్ (పురుషులు, మహిళలు) ఛాంపియన్‌షిప్ 2025%–%2026 న్యూఢిల్లీలోని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో వినాయక మిషన్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) చెన్నై క్యాంపస్‌లో 24న ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీని ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ విభాగం నిర్వహించింది. ఈ ప్రారంభోత్సవానికి చాన్సలర్ డా. ఎ. ఎస్. గణేశన్ హాజరై ఛాంపియన్‌షిప్‌ను అధికారికంగా ప్రారంభించారు. క్రీడలు, సమగ్ర విద్యను ప్రోత్సహించే దూరదృష్టి నాయకుడిగా ఆయన ప్రసిద్ధి చెందారు. డా. ఎస్. అనురాధ గణేశన్, వైస్ ప్రెసిడెంట్, విఎమ్ఆర్ఎఫ్–డియు) తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమానికి వైస్–చాన్సలర్ ప్రొ. డా. పి. కె. సుధీర్ అధ్యక్షత వహించగా జె. సురేష్ సామువేల్ (చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, (విఎమ్ఆర్ఎఫ్) ఆర్. ఎస్. శన్ముగ సుందరరామ్ (డైరెక్టర్, స్టూడెంట్స్ వెల్ఫేర్, (విఎంఆర్ఎఫ్‌–డియు)అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైస్–చాన్సలర్ ప్రొ. డా. పి. కె. సుధీర్ అధ్యక్షత వహించారు. తదితర ప్రముఖులలో జె. సురేష్ సామువేల్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్, ప్రొ. డా. ఆర్. ఎస్. శన్ముగ సుందరరామ్, డైరెక్టర్ (స్టూడెంట్స్ వెల్ఫేర్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చుతూ ప్రముఖ అతిథులు హాజరయ్యారు. వారిలో యోగేశ్ మాల్వియా, ద్రోణాచార్య అవార్డు గ్రహీత (మల్లఖంభ్) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఎఐ) మల్లఖంభ్ స్టీరింగ్ కమిటీ చైర్మన్‌బీ డా. విపన్ చంద్ర



పఠానియా, సెక్రటరీ జనరల్, మల్లఖంభ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, దురై సెంటిల్ కుమార్, జనరల్ సెక్రటరీ, తమిళనాడు మల్లఖంభ్ అసోసియేషన్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 70 విశ్వవిద్యాలయాల నుంచి 700 మందికి పైగా క్రీడాకారులు, అలాగే 50 టీమ్ మేనేజర్లు, 50 కోచ్‌లు, 50 న్యాయమూర్తులు పాల్గొనడం ద్వారా ఇది ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద యూనివర్సిటీ స్థాయి మల్లఖంభ్ పోటీగా నిలిచింది. ఈ పోటీ అక్టోబర్ 24 నుంచి 27 వరకు జరుగుతుంది. ఈ ఛాంపియన్‌షిప్ భారత సంప్రదాయ క్రీడ మల్లఖంభ్‌ను పోత్సహిస్తూ యువతలో శారీరక దృఢత, క్రీడాస్ఫూర్తి, జాతీయ గౌరవాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తోంది.

## తెలంగాణ లేజిస్లేచర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా హైకోర్ట్ అడ్వకేట్ తులసి రాజ్ గోకుల్ నియామకం



హైదరాబాద్, మేజర్ న్యూస్:వికారాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తులసి రాజ్ గోకుల్ గారు నిజాం కాలేజీ నుండి గ్రాడ్యుయేషన్ ను మరియు పడాల రామిరెడ్డి లా కాలేజీలో లా కోర్స్ ను పూర్తి చేశారు. గత 30 సంవత్సరాలుగా న్యాయవాదిగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లలో ప్రాక్టీస్ చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధమైన, శాసన వ్యవహారాలలో నిష్టాతుడుగా తులసి రాజ్ గోకుల్ గారు అందరికీ సుపరిచితులు. లేజిస్లచర్ స్టాండింగ్ కౌన్సిల్ గా బాధ్యతలను స్వీకరించిన తులసి రాజ్ గోకుల్ గారు శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని, శాసన పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తులసి రాజ్ గోకుల్ గారికి అభినందనలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మరియు లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్, వి. నరసింహా చార్యులు గార్లు హైకోర్టు న్యాయవాదిగా తులసి రాజ్ గోకుల్ గారి అనుభవం, సలహాలు లేజిస్లేటివ్ పాలనా వ్యవహారాలలో ఉపయోగపడుతాయని తెలిపారు.

## కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం...

### కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ ):** శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు, సేవలు భావితరాలకు పూర్తిగా నిలుస్తాయని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ఎస్ఐ రమేష్ కుమార్ ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసులు నిర్వహించే విధులు, క్రిమినల్ డేటా నిర్వహణ, కేసులు, శిక్షలు,ఆయుధాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలపై,మత్తు పదార్థాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన, కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, స్టేషన్ రైటర్ శంకరయ్య, రిసెప్షనిస్ట్ మహాదేవి,పోలీసు సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ జాగృతి ఇంచార్జ్‌గా సీమల రమేష్

కేశంపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ జాగృతి షాద్‌నగర్ ఇంచార్జ్‌గా కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన సీమల రమేష్ కురుమ నియమితుల య్యారు. రమేష్‌కు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామకపత్రాన్ని అందజేశారు. రమేష్ నియామకం పట్ల మండల జాగృతి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## యువతను ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో కృషి చేస్తా...

- విద్యా, విజ్ఞానం లక్ష్యమే ధ్యేయంగా సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానంటున్న గోరటి వెంకటేశం...

**యాచారం, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలు తీర్చడంలో తన శక్తి వంచన లేకుండా, ఉద్యోగ భాధ్యతగా నిరంతరం పని చేస్తానని,తనను నందివనపర్తి ప్రజలు ఆశీర్వదించాలని గోరటి వెంకటేశం కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రావడంతో గ్రామానికి చెందిన గోరటి వెంకటేశం ఎన్నికల బరిలో ఉంటున్నట్లు, రాజ్యాంగ పరంగా తన హక్కును సద్వినియోగం చేసుకోనున్నట్లు తెలిపారు. శుక్రవారం రోజు మండల కేంద్రం లో విలేకర్ల సమావేశం నిర్వహించిన గోరటి వెంకటేశం మాట్లాడుతూ... రాజ్యాంగపరంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ అభివృద్ధి లో పాలుపంచుకోవడానికి స్థానిక ఎన్నిక బరిలో నిల్చోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సాంకేతిక ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాల్లో రాణించానని, దేశంలోని పలు రాష్ట్రాల్లో, విదేశాల్లో ఉద్యోగ రంగంలో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్నానని అన్నారు. చదువు విలువ తనకు తెలుసని, చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా మారుతుందన్న ఉద్దేశంతో తన గ్రామాన్ని విద్యారంగంలో ముందుకు తీసుకుపోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం గ్రామంలో ప్రాథమిక విద్య చదువుతున్న విద్యార్థుల నుంచే చదువుపై ఆసక్తి పెరిగేలా, నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తానని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి కమ్యూనిటీ భవనాల్లో కంప్యూటర్లు అందించి, గ్రామంలో ఉండే విద్యావంతులైన విద్యార్థులచే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందిస్తానని, శిక్షణ ఇచ్చిన విద్యావంతులైన గ్రామస్తులకు వేతనాలు అందించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులు, యువతలో ఉన్న టాలెంట్ ను వెలికి తీసే ప్రతి ఒక్క కళ కు రూపుదిద్దేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్, గ్రామ లైబ్రరీ, క్రీడా సామాగ్రితో సమకూరిన అవుట్డోర్, ఇండోర్ ఆటలను ఆడిస్తూ, టోర్నమెంట్లు నిర్వహించి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తానని తెలిపారు. అన్ని రంగాల్లో గ్రామ పెద్దలు, గ్రామస్థుల సలహాలు, సూచనలు పాటిస్తూ గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని, నంది వనపర్తి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించాలని గోరటి వెంకటేశం నంది వనపర్తి ప్రజలను కోరారు. నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక సలహా, నైపుణ్యాన్ని పెంపొందించే విద్యావేత్తలను, వక్తలను పిలిపించి వారిలో చైతన్యం నింపే విధంగా చర్యలు తీసుకుని, ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. నంది వనపర్తి ప్రజలు చైతన్యంతో ఆలోచించి తనకు సహకరించాలని కోరారు.

## సీఎం రేవంత్ చొరవతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ :** సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకువెళ్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. కొడంగల్‌లో డివైడర్ నిర్మాణం, మార్కెట్ కమిటీ కార్యాలయ భవన నిర్మాణం, డిగ్రీ కళాశాల ఆవరణలో క్రీడా మైదానం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కడా కార్యాలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి జిల్లా అదనపు కలెక్టల్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ బలరామ్‌నాయక్ తదితరులతో కలిసి నష్టపరిహారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చొరవతో కొడంగల్ అభివృద్ధికి కోట్లాది రూపాలయ నిధులు మంజూర్ అవుతున్నాయన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్.ప్రశాంత్, నర్సిము లుగౌడ్, ఆవుటి శేఖర్, పట్టణ అధ్యక్షుడు నయీమ్, నాయకులు ఆసిఫ్‌ఖాన్, శంకర్‌నాయక్, సయ్యద్ అశ్వాఖ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అవినీతిపై డీజీపీ సీరియస్

● మొత్తం ఎంత...ఎవరికి ఎంతపై దర్యాప్తు ● రంగంలోకి దిగిన ఎస్‌బీ,ఏసీబీ ● బాధితులను విచారించిన వైనం

● రూ. 20 లక్షల లంచంపై ఆరా..! ● అక్రమార్కులకు బిగిస్తున్న ఉచ్చు

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఏసీబీ అధికారుల అక్రమాలపై రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతిని అరికట్టే శాఖలో అక్రమాలకు పాల్పడే వారిపై త్వరిత గతిన విచారించి నివేదిక సమర్పించాలని ఏసీబీ, ఇంటెలిజెన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఏసీబీలో విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడితే సహించేది లేదని, ఏ స్థాయి అధికారి అయినా సరే చర్యలు తప్పవని తేల్చిచెప్పినట్లు సమాచారం. ఏసీబీలో ఉంటూ అక్రమాలకు పాల్పడిన అక్రమార్కులపై అటు ఏసీబీ ఉన్నతాధికారులు, ఇటు ఇంటెలిజెన్స్ అధికారులు విచారణ వేగవంతం చేశారు. ఇందులో భాగంగా వరంగల్ ఏసీబీ డీఎస్పీ వేధింపులపై ఏసీబీ డీజీ చారు సిన్హాకు ఫిర్యాదు చేసిన బాధితుల నుంచి ఇంటెలిజెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు. ముఖ్యంగా రూ. 20 లక్షల లంచం మొత్తాలు ఎవరి నుంచి ఎవరికి చేరాయి, ఈ అవినీతికి ఎవరు కొమ్ము కాస్తున్నారన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా ఇంటెలిజెన్స్ అధికారుల బృందం ఆగస్టు 29న ఆదాయానికి మించి ఆస్తుల కేసులో నిందితుడు మాజీ ఎంఆర్‌ఓను దాదాపు 2 గంటల పాటు విచారించారు. ఈ కేసు ఎలా నమోదైంది, కేసు దర్యాప్తులో ఏసీబీ అధికారులకు ఎవరెవరిని విచారించారన్న విషయాలపై ఆరా తీశారు.

**ఏసీబీ విచారణ ..** వరంగల్ ఏసీబీ డీఎస్పీ లంచాల భాగోతంపై ఏసీబీ డీజీ చారుసిన్హా ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేంద్ర కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారులు ఈ కేసులో బాధితులను ప్రశ్నించారు. మాజీ ఎంఆర్‌ఓకు సంబంధించిన కేసులో మొత్తం ఎంత మందిని వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య విచారించారు, అందులో




ఎవరెవరికి నోటీసులు ఇచ్చారన్న సమాచారం సేకరించారు. అలాగే బినామీల నుంచి కోటిన్నర రూపాయలు లంచం ఎవరి ద్వారా అడిగారు, అందులో రూ. 20 లక్షలు ఎవరి చేతుల మీదుగా అక్రమార్కులకు చేరిందన్న కోణంలోనూ దర్యాప్తు సాగించారు. అదేవిధంగా ఈ కేసులో మొత్తం ఎంత లంచం డిమాండ్ చేశారు, ఆయా మొత్తాలలో ఎవరి వాట ఎంత? అన్న విషయాలపైనా దృష్టి కేంద్రీకరించారు. నేపథ్యంలో బాధితులను మూడు పర్యాయాలు విచారించి ఈకేసులో బాధితుల వద్ద ఉన్న ఆధారాలను స్వాధీన పర్చుకున్నారు. ఈ కేసులో రూ. 20 లక్షల లంచం మొత్తాలు అవినీతి అధికారికి ఇచ్చిన తరువాత జరిగిన రెండు ఆడియో రికార్డులను ఏసీబీ ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. అలాగే లంచానికి సంబంధించిన భారీ మొత్తాలను ఇచ్చే ముందు హైదరాబాద్‌కు చెందిన డీఎస్పీ మరో ముగ్గురు కలిసి పిస్తా హౌస్‌లో భోజనం చేసిన సమయంలో సీసీ ఫుటేజీ, కాల్‌డేటా ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేయనున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 11 రాత్రి వరంగల్ లోని పిస్తా హౌస్‌లో హైదరాబాద్‌కు చెందిన డీఎస్పీ, మరో ముగ్గురు వ్యక్తులు కలిసి భోజనం చేసిన బిల్లును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నగదు చేతులు మారిన ప్రాంతంలో ఎవరెవరి ఫోన్లు ఉన్నాయని గుర్తించేందుకు ఏసీబీ ఉన్నతాధికారులు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు సాగిస్తున్నారు.

**ఇంటెలిజెన్స్ దర్యాప్తు ..** వరంగల్ ఏసీబీలో అవినీతి భాగోతంపై ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్ సీరియస్ అయినట్లు సమాచారం. తాను ఏసీబీ డీజీగా ఉన్న సమయంలోనే సదరు ఎంఆర్‌ఓపై కేసు నమోదైందని, ఈ కేసు పూర్వాపరాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని వరంగల్ ఇంటెలిజెన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఇంటెలిజెన్స్ సీఐ, డీఎస్పీలు ఈ కేసుకు సంబంధించి దాదాపు 3 గంటల పాటు విచారించి కీలక విషయాలను రాబట్టినట్లు తెలియవచ్చింది. ముఖ్యంగా మాజీ ఎంఆర్‌ఓ ఇంట్లో సోదాలు, నిందితుని అరెస్ట్, రిమాండ్, బెయిల్, బినామీల విచారణ వరకు అన్ని అంశాలపై సమగ్ర విచారణ జరిపినట్లు సమాచారం.

**బిగుస్తున్న ఉచ్చు ..** వరంగల్ మాజీ ఎంఆర్‌ఓ కేసులో బినామీల పేరిట ఏసీబీ అధికారులు విచారించిన వైనంపై ఆ శాఖ ఉన్నతాధికారులు మరోసారి విచారణ చేపట్టనున్నారు. ఈ కేసులో కొందరిని బినామీల పేరిట బెదిరింపులు, వేధింపులకు పాల్పడినట్లు ఏసీబీ ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. అసలు రూ.కోటిన్నర లంచం మొత్తాలలో ఎవరి వాటా ఎంత, తొలివిడత రూ. 20 లక్షలలో ఎవరెవరు ఎంత ముట్టాయన్న విషయాలపై ప్రత్యేక దర్యాప్తు సాగిస్తున్నారు. ఈ కేసు విచారణను ఏసీబీ ఉన్నతాధికారులు అత్యంత రహస్యంగా చేపడుతున్నట్లు తెలియవచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులంతా ఒకే బ్యాచ్ కావడంతో ఆ బ్యాచ్ అధికారులలోనూ ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## జూబ్లీహిల్స్‌లో.. మల్కాజిగిరి బీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శనివారం మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి, వినాయక్ నగర్, గౌతంనగర్, ఆనంద్ బాగ్ డివిజన్ లకు చెందిన నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీ నుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు మోనార్ భాగ్యానంద్ రావు, ఉస్మాన్, సయ్యద్ ఖలీల్, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, జేఏసీ వెంకన్న, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, గుత్తి చందూ, హేమంత్ పటేల్, మారుతీ ప్రసాద్




తదితరులు తమకు కేటాయించిన బూత్ లలో ఇంటిఇంటికీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌ను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభు త్వ హాయంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ చేసిన అభివృద్ధి పనులే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాంది కాబోతోందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అన్నారు.

## గిరిజన, బంజారాల ఆరాధ్య దైవం తుల్జాభవానీ

**కడ్తాల్, మేజర్‌న్యూస్** : గిరిజన, బంజారాల ఆరాధ్య దైవం తుల్జాభవానీ మాత అని, అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ ఆకాంక్షించారు. దైవ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని, కాన్గుబావితాండ తుల్జాభవానీ ఆలయాభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటునిస్తానని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతి పరిధిలోని కాన్గుబావితాండలో నూతనంగా నిర్మించిన తుల్జాభవానీ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, స్థానిక నాయకులతో కలిసి హాజరై అమ్మవారికి పరత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో వేదపండితుల మంత్రో చ్ఛరణల మధ్య పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. అనంతరం తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్టను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మాజీ జడ్‌పిటిసిని ఆలయకమిటి, ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బోజ్య మహారాజ్, భిక్య నాయక్, రాములు నాయక్, సేవ్యనాయక్, పాండు నాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శీను నాయక్, టిక్ లాల్ నాయక్, నరేష్ నాయక్, జాన్యా నాయక్, రూప్‌సింగ్ నాయక్, శ్రీను, అంజి, రాజు, రవి, రెడ్యా, బిచ్యా, హరియా, జగన్, చందర్, స్థానిక మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌వద్ద సెల్‌ఫోన్ దొంగపై కలకలం రేపిన డి.సి.పి. కాల్పులు

● డి.సి.పి. గన్‌మెన్‌మీద రౌడీషీటర్ కత్తితో దాడికి ప్రయత్నిస్తుండగా డి.సి.పి. చైతన్య కాల్పులు ● సంఘటన స్థలానికి చేరుకున్న నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌వద్ద శనివారం సాయంత్రం 5.00 గంటలకు ఓ రౌడీషీటర్,సెల్‌ఫోన్ దొంగపై సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. చైతన్య కాల్పులు జరిపిన సంఘటన శనివారం తీవ్ర కలకలం రేపింది. సెల్‌ఫోన్ దొంగ ఏకంగా డి.సి.పి.మీదే కత్తితో దాడికి యత్నించగా, సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. గన్‌మెన్ తగిన జోక్యం చేసుకుని,అతన్ని పట్టుకోడానికి ప్రయత్నిస్తుండగా,గన్‌మెన్‌మీదే సెల్‌ఫోన్ దొంగ కత్తితో గన్‌మెన్‌ను పొడిచేందుకు ప్రయత్నిస్తుండగా,వారిద్దరు తోపులాడుతుండగా, డి.సి.పి. గన్‌మెన్ కిందపడడంతో, వెంటనే డి.సి.పి. చైతన్య వెంటనే దొంగమీద రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ సంఘటన సమాచారాన్ని అందుకున్న వెంటనే నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ హుటాహుటీన విక్టోరియా ప్లే గ్రౌండ్ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో కాల్పుల ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఓ ప్రాంతంలో ఇద్దరు సెల్‌ఫోన్ దొంగలుకల్సి మొబైల్‌ను తస్కరించి, ఆటోలో పారిపోతుండగా, వారి కదలికలను గమనించిన తమ పోలీసులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో,ఇదే మార్గంలో వెళ్ళుతున్న సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. చైతన్య,అతని గన్‌మెన్‌లుకల్సి పారిపోతున్న ఇద్దరు సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించారు. వీరిలో ఓ దొంగ పారిపోగా, మరో దొంగ కత్తితో ఏకంగా డిసిపి గన్‌మెన్‌కు,సెల్‌ఫోన్ దొంగలమధ్య తోపులాట జరిగింది, ఈ తోపులాటలో డి.సి.పి. గన్‌మెన్ కిందపడిపోవడంతో, వెంటనే డి.సి.పి. చైతన్య తనవద్దనున్న గన్‌తో సెల్‌ఫోన్ దొంగమీద రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సెల్‌ఫోన్ దొంగకు ఓ బుల్లెట్ చేతికి,మరో బుల్లెట్ కడుపులో తగిలిందని, గాయాలకు గురిఅయిన మహ్మద్ ఓమర్ అన్సారీఅని, చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి తగిన వైద్య సేవలు అందిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. పోలీస్ కాల్పుల్లో గాయపడిన ఈ సెల్‌ఫోన్ దొంగ, కాలపత్తర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా నమోదు అయినట్లు, ఇతనిమీద ఇప్పటికే 20 క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు, రెండుసార్లు పి.డి. యాక్టునుకూడ ప్రయోగించడం జరిగిందని,రెండు సంవత్సరాలు జైలు జీవితం గడిపినట్లు ,నాలుగు సంవత్సరాలక్రితం జైలునుంచి వచ్చినట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ప్రధానంగా ఈ రౌడీషీటర్ మారణాయుధాలను ధరించి, ప్రజలను,వ్యాపారులను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం,ప్రాపర్టీ దొంగతనాలకు పాల్పడడంవంటి పలు నేరాలకు పాల్పడినట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఇతనివెంట మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు,అతన్నికూడ పట్టుకునేందుకు తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. నగరంలో రౌడీషీటర్ల కల్చర్‌కు తెరలేపినట్లు అయింది. మొత్తానికి రౌడీషీటర్ల బరి తెగింపు,పోలీసులమీదే దాడికి పాల్పడుతున్న సంఘటనలు ఒక్కసారిగా పోలీసులకే ఓ సవాల్‌గా మారిందంటూ నగర ప్రజల్లో ఈ ఘటనలు తీవ్ర చర్చానీయాంశంగా మారింది.

## జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ విజయం ఖాయం

### మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని మల్కాజిగిరికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆ ర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే, సోమాజిగూడ డివిజన్ ఇంచార్జ్, మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆయన, నాయకులు ఉమాపతి, వెంకట్, సంజు, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, చెవుల వెంకట్, సాయితో కలిసి బూత్ నెంబర్ 306 లో ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా మురుగేష్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ను అన్ని విధాలా అభివృద్ధి పథంలోకి తీసు కుని వెళ్లిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపి నాథ్ సేవలను చూసి, ఇక్కడి ప్రజలు బీఆ ర్ఎస్ కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నా రని తెలిపారు..మాగంటి సునీత గోపినాథ్ భారీ మెజారిటితో విజయం సాధించడం తథ్యమని మురుగేష్ ధీమా వ్యక్తం చేశారు